Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 272 | హైదరాబాద్ | ఆదివారం 16 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# సప్తధారతో వికసిత భారతం

## 2047 నాటికి వికసిత భారతాన్ని ఆవిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపు

- ఏడు రకాల శక్తులు కలిస్తే ఇది అసాధ్యం కాదని భరోసా
- అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించిన ప్రధాని



స్వాతంత్ర్య సిద్ధికి వందేళ్లు నిండేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. పన్నెండేళ్లలో సాధించిన పురోగతిని వివరిస్తూనే.. 2047 నాటికి వికసిత భారతాన్ని ఆవిష్కరించేందుకు ఒక్కొక్కరూ కంకణం కట్టుకుని తమవంతు తోడ్పాటు, కృషి చేయాలని ఆయన ఎర్రకోట వేదికగా శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్యోత్సవ వేడుకల్లో కోరారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 15 (ప్రజాతీర్పు)

ఏడు రకాల శక్తులు కలిస్తే (సప్త ధార) ఇది అసాధ్యం కానేకాదని భరోసానిచ్చిన మోదీ.. లక్ష్యసాధనకు సాధించాల్సిన ప్రగతిపై కూడా నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించారు. దేశీ కంపెనీల్లో కనీసం యాభై ఫార్చ్యూన్ 500 జాబితాలో చోటు సంపాదించుకోవాలని, అంతర్జాతీయంగా టాప్ 5 బ్యాంకుల్లో ఒకటైనా భారత్‌ది అయి ఉండాలని స్పష్టం చేశారు. ప్రపంచ భవిష్యత్తును శాసించనున్న కృత్రిమ మేధ రంగంలో అగ్రస్థానంలో నిలిచే లక్ష్యంతో వచ్చే ఏడాది కోటి మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని ప్రకటించారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు విభేదాలు మరచి రాజకీయ పార్టీలన్నీ ముందుకు రావాలని కోరారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే.. 'కులగణన'

## తెలంగాణను ఆదర్శంగా తీసుకునే కేంద్రం జనగణనలో కులగణనను చేర్చింది

- త్వరలోనే ఆన్‌లైన్‌లో ప్రజావాణి... ఎక్కడి నుంచైనా అర్జీలు పంపవచ్చు
- విద్యాసంస్థల్లో వివక్ష నిర్మూలనకు త్వరలో రోహిత్ వేముల చట్టం
- సినీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- 2.5లక్షల మందికి కొత్తగా పింఛన్లు
- మూసీ, ఫ్యూచర్ సిటీ నిర్వాసితులకు పరిహారం... త్వరలో నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ
- స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



'రాష్ట్రంలో కులగణన చేసి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. జనగణనలో కులగణన చే యాలన్న తెలంగాణ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో చేసిన కులగణన నివేదికను కేంద్రానికి పంపించాం. దీనితో కేంద్రం కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడానికి దోహద పడింది. దేశంలోనే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించి కులాల వారీగా సామాజిక స్థితిగతులను వెల్లడించాం.

హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రజాతీర్పు)

59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి వ ర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది. బీసీలకు



రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపించాం. చివరగా దేశంలో 1931లో బ్రిటిష్ పాలనలో కులగణన జరిగింది'అని ముఖ్యమంత్రి ఎ.రేవం త్‌రెడ్డి వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకు ముందు ఆయన పరేడ్

- మిగతా 2వ పేజీలో



# ఇందిరాభవన్‌లో 'జాతీయ గీత' వివాదం

-2లో

## 'వందేమాతరం' ప్లే అవుతుండగా సోనియా సంజ్ఞలు

- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- సోనియా గీతాన్ని ఆపేయాలని సూచించారంటూ బీజేపీ శ్రేణులు ఫైర్
- గీతాలాపనపై కాంగ్రెస్‌కు పట్టింపు లేదని విమర్శలు
- ఖర్గే కోసం కుర్చీ పురమాయించిన సమయంలోనే సంజ్ఞలు: కాంగ్రెస్

# ఆరు నెలలకో పోటీ పరీక్ష

## నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడొద్దు

సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి




నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయమాటల్లో పడొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆరు నెలలకో పోటీ పరీక్ష నిర్వహిస్తామన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

సంగారెడ్డి, ఆగస్టు 15 (ప్రజాతీర్పు)

రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా, ప్రస్తుతం పది వేల పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. నిరుద్యోగుల అభ్యర్థన మేరకు వయోపరిమితిని రెండేళ్లు సడలించినట్లు చెప్పారు. రేషన్ కార్డు కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు. అది ప్రజల ఆత్మగౌరవం. ఇంది రమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు

- మిగతా 2వ పేజీలో



# ఇండోనేసియాలో భూకంపం

## 47 మంది మృతి .. తీవ్రత 7.7గా నమోదు

- ఫ్లోరెస్ ద్వీపంలో పెను విధ్వంసం
- కొనసాగుతున్న సహాయక చర్యలు

-2లో

ఇండోనేసియా సముద్రతీర ప్రాంతంలో శనివారం సంభవించిన భారీ భూకంపం 47మంది ప్రాణాలు బలితీసుకుంది. భూకంపం తాకిడికి పలు భవనాలు, ఇళ్లు కూలిపోగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సుమారు 7.7 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం ఘటనలో పలువురు గాయపడ్డారని, అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో అవినీతిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారు

## కల్యాణలక్ష్మి రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర

నల్సార్ విద్యార్థుల ధైర్యానికి సెల్యూట్: కేటీఆర్

రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇప్పుడు ప్రతిపక్షాలు చెప్పడం కాదని, అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు.



-2లో

# మేమిచ్చిన రైతుబంధు నిధులే ఎక్కువ

## భారాస నేత హరీశ్‌రావు

కేసీఆర్ ప్రభుత్వంలో రెండేళ్లలో ఇచ్చిన రైతుబంధు నిధుల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.15 వేల కోట్లు తక్కువ ఇచ్చిందని భారాస శాసనసభా పక్ష ఉపనేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. రైతుబంధు రూ.2 వేలు పెంచి ఇచ్చామని అబద్ధాలాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెంపలేసుకోవాలన్నారు.

-2లో



# తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే.. 'కులగణన'

(మొదటి పేజీ తరువాయి)



మైదానంలో అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే.. ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్ ప్రారంభించి త్వరలోనే ఇక ఆన్‌లైన్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. రాష్ట్రంలో ఏ మూల నుంచి అయినా అర్జీలను నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తాం. వాటి పరిష్కార పురోగతిని ప్రత్యేక డ్యాష్‌బోర్డు ద్వారా నిరంతర పర్యవేక్షిస్తాం. ఈనెల 17 నుంచి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ స్కీమ్ అమల్లోకి తెచ్చాం. టీఫైబర్ ద్వారా భారత్ నెట్ రెండో దశలో 8,895 గ్రామపంచాయతీలకు డిజిటల్ కనెక్టివిటీ విస్తరించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి మొత్తం వ్యయంలో 12.4 శాతం కేటాయించాం. కనీస వేతనాలను సవరించి 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కల్పించాం. గిగ్ కార్మికులకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాం. సినీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చాం. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులపై వివక్షను అరికట్టేందుకు రోహిత్ వేముల తెలంగాణ చట్టానికి రూపకల్పన చేస్తున్నాం. 55 కి.మీ. పరిధిలో మూసీ పునరుజ్జీవనంలో భాగంగా 39 కొత్త ఎస్టీపీల నిర్మాణంతోపాటు 2.5 టీఎంసీల గోదావరి నీళ్లను మూసీకి తరలించే ప్రణాళికను తీసుకెళ్తున్నాం. మూసీ పరీవాహకంలో నివాసితులకు ఎలాంటి కష్టం, నష్టం కలిగించం. మీ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది.

రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశ జీడీపీలో రాష్ట్రవాటాను 10 శాతానికి పెంచే దిశగా ముందుకు సాగుతున్నాం. భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్‌జీరో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి భూములిచ్చిన ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటాం. కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన రాష్ట్ర వాటా సాధించే విషయంలో రాజీ లేదు. అటు తుమ్మడిహెట్టి నుంచి ఇటు పాలమూరు వరకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. టీజీఐపాస్‌తో రూ. 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయి. నెక్స్‌ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ2026తో తెలంగాణను ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో నిలబెట్టేలా దిశా నిర్దేశం చేసుకున్నాం. తొలి దశలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షల ఇందిమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నాం. అధికారం చేపట్టిన 32 నెలల్లో దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెట్టాం. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ విద్య ప్రారంభించాం. ప్రభుత్వ శాఖల్లో 72 వేల ఉద్యోగ నియామకాలను పూర్తి చేశాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం. దక్షిణ భారత దేశంలో తొలి రోబోటిక్ కిడ్నీ మార్పిడి నిర్వహించిన తొలి ప్రభుత్వ ఆస్పత్రికి నిమ్స్ చరిత్ర సృష్టించింది. డ్రగ్స్, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేసి కల్తీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణకి టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు చేసుకున్నాం.

# సప్తధారతో వికసిత భారతం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించడంలో యువత నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో సాయుధ నక్సలిజం లేకుండా పోయినా 'దిమాగీ నక్సల్స్'ఇంకా ఉన్నారని హెచ్చరించారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాజధాని ఢిల్లీలో ఘనంగా మొదలయ్యాయి. శనివారం ఉదయం 6.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ రాజ్‌ఘాట్‌లో జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణశాఖ కార్యదర్శి, గార్డ్ ఆఫ్ హానర్ కమాండర్ సుమారు 7.15 గంటల ప్రాంతంలో ప్రధానిని ఆహ్వానించారు. ఆ తరువాత ప్రధాని గార్డ్ ఆఫ్ హానర్‌ను అందుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వందేమాతర గీతం 150వ వార్షికోత్సవాన్ని చిరస్మరణీయం చేస్తూ ఆర్మీబ్యాండ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మొదటిసారి దీన్ని ఆలపించడం, ఆ తరువాత 21 తుపాకులతో 'రాష్ట్రీయ సెల్యూట్', జాతీయ గీతాలాపన జరిగాయి. ఇదే సమయంలో భారతీయ వాయుసేనకు చెందిన రెండు ఎంఐ17 హెలికాప్టర్లు వేదికపై పుష్పవర్షం కురిపించాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని, మరోటి 'వందే మాతరం'అని రాసి ఉన్న జెండాను మోసుకెళుతూ కనిపించాయి. అనంతరం 7.40 గంటలకు ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం భారతీయులు అందరి లక్ష్యం కావాలని నిర్దేశించిన ప్రధాని మోదీ ఎర్రకోటపై తొలిసారి వందేమాతరం పాడటంపై సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో ప్రకృతి వైపరీత్యాల బారిన పడి ఇబ్బందులు పడుతున్న వారికి దేశం దన్నుగా ఉంటుందని భరోసానిచ్చిన ప్రధాని గత పన్నెండేళ్లలో వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని సోదాహరణంగా వివరించారు. అనంతరం వికసిత భారత లక్ష్యాన్ని అందుకునేందుకు సాయం చేయగల సప్తధార శక్తులను ప్రకటించారు. అంతేకాకుండా దేశం అనుకున్నది అనుకున్నట్టుగా సాధించేందుకు వేయాల్సిన ముందడుగులను వివరించారు. యువత ఉన్నత శిఖరాలను అందుకునేందుకు దేశం అండగా ఉంటుందని చెప్పిన ప్రధాని మత్తుమందుల మహమ్మారిని పారదోలే లక్ష్యంతో వలంటీర్లు, ఎన్జీవోలు, సామాజిక, సాంస్కృతిక సంస్థలు, ఆధ్యాత్మిక నాయకులతో కలిసి వంద వారాల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించారు.

## రాష్ట్రంలో అవినీతిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రజాతీర్పు)**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. కేటీఆర్ జాతీయ జెండా ఎగంవేసి మాట్లాడారు. "తెలంగాణ కాంగ్రెస్ పార్టీని రాహుల్‌గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చారు. గతంలో ప్రధాని కూడా ఈ వ్యాఖ్యలు చేశారు. వీటిపై దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమే. పేదలు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.5–6 లక్షలు సాయం పొందాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం పలు షరతులను విధిస్తోంది. తెలంగాణలో ఒక్క ఇంజిన్‌తో కేసీఆర్ ప్రభుత్వం అనేక రంగాల్లో మెరుపు వేగంతో అభివృద్ధి చేసింది. డబుల్ ఇంజిన్‌తోనే దేశం అభివృద్ధి చెందదు. రాష్ట్రం బాగు కోసం సీఎం రేవంత్‌రెడ్డి 18 గంటలు పని చేయడం లేదు. ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల ప్రయోజనాల కోసం పని చేస్తున్నారు. ఆడపిల్లల కోసం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి పథకాన్ని కోర్టు తీర్పును అడ్డుపెట్టుకుని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. భారాస ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నారు. తమ హక్కులు, గౌరవం కోసం ధైర్యంగా నిలబడిన నల్సార్ విద్యార్థులకు నేను సెల్యూట్ చేస్తున్నా" అని కేటీఆర్ పేర్కొన్నారు. భారాస ముఖ్య నేతలు మధుసూదనాచారి, మహమూద్ అలీ, పొన్నాల లక్ష్మయ్య, సురేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

## కామన్ మెన్స్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కోరుట్ల ఆగస్టు 15 (ప్రజాతీర్పు)**

పట్టణంలో కామన్ మెన్స్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కామన్ మెన్స్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిదూల్ అహద్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ తిరుమల గంగాధర్, మాజీ జెడ్పీటీసీ, మండల అధ్యక్షులు కొంతం రాజం, వివిధ ఆసుపత్రుల వైద్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. మొహమ్మద్ కిజర్‌కు ఘన సన్మానం: జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కిజర్‌ను కామన్ మెన్స్ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. సమాజ సేవతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. సీనియర్ పాత్రికేయులు శికారి గోపికి సన్మానం: సీనియర్ పాత్రికేయులు శికారి గోపిని కూడా ఆర్గనైజేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో శికారి గోపి, సయ్యద్ హసన్, మహమ్మద్ మొయిజ్ అన్వర్, మహమ్మద్ సుమైర్, మహమ్మద్ ఖిజర్, మహమ్మద్ కైఫ్, మహమ్మద్ రుహాన్, మహమ్మద్ రయాన్, సయ్యద్ అన్వర్, మహమ్మద్ అఖీల్, మాసి ఉర్ రెహ్మాన్, మహమ్మద్ ఆజం, మహమ్మద్ అమన్, మహమ్మద్ నదీమ్, మహమ్మద్ అమెర్, ముస్తాక్, మహమ్మద్ డానిష్, మహమ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరు నెలలకో పోటీ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆకలితో అలమ టించకూడదన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఆమె స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం 32 నెలల పాలనలో రైతులు, మహిళలు, నిరుపేదలు లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. మా పథకాలపై చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. భారాస, భాజపా పార్టీలు ఒకే నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. ఆ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఆలోచించాయా? గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల పేరుతో మోసం చేసింది. మా ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఏడున్నర లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు. రెండు పడక గదుల ఇళ్లు పంపిణీ చేసిన ప్రాంతాల్లో భారాస ఓట్లు అడగాలి.. ఇందిరమ్మ ఇళ్లున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని గతంలో నేను చేసిన సవాల్‌కు కట్టుబడి ఉన్నా. ఒంటరి, వితంతు మహిళలకు రెండున్నర లక్షల పింఛన్లు పంపిణీ చేయాలని నిర్ణయించాం. అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేసే బాధ్యత మా ప్రభుత్వానిది. దేశంలో తెలంగాణ రైతులకు అత్యల్ప రుణభారం ఉందని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనికి కారణం మేం అమలు చేసిన రుణమాఫీయే. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల మాఫీ కోసం రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు ఎవరి ప్రభుత్వం ఏం చేసిందనే దానిపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నా. భారాస ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును బంద్ చేయలేదు.. రూ.2 వేలు పెంచి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తున్నాం. మా ప్రభుత్వం రూ.90 వేల కోట్ల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించింది. వరి వేస్తే ఉరి అని భారాస ప్రభుత్వం ప్రచారం చేసింది. మరోపక్క కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలో ధాన్యం పండించారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదన్నారు. మీ తమ్ముడు రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించడానికి మేం ఇచ్చిన పాలపిట్ట చీరలు కట్టుకొని మహిళలు వచ్చారు. ఈసారి సారె కింద చిలకపచ్చ చీరలు పంపిణీ చేస్తాం. గత భారాస ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో సైతం అవినీతికి పాల్పడింది. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను మహిళలు కట్టుకోకుండా.. పంట పొలాలకు కాపలాగా వాడుకున్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ.11 వేల కోట్లు ఆర్టీసీకి ఇచ్చాం. భారాస గత పదేళ్ల కాలంలో చేసిన అప్పు రూ.8.11 లక్షల కోట్లకు ఏటా రూ.75వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. రూ.వెయ్యికోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకరు. రాహుల్ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడు. ఆయన పోటీపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నేను నిర్ణయం తీసుకోం. రాహుల్ గాంధీయే నిర్ణయిస్తారు. భారాస నేతలు ఏం చేసినా సామాజిక మాధ్యమాల్లో ప్రకటిస్తుంటారు. ఇటీవల ఓ భారాస నేత శివమొగ్గలో పూజలు చేశారు. వాటినెందుకు సామాజిక మాధ్యమాల్లో పెట్టలేదు. మా పీసీసీ అధ్యక్షుడు అడిగితే నోటీసు ఇచ్చారు. శివ మొగ్గలో చేసిన పూజలేంటో వెల్లడించాలన్నది మా డిమాండ్. నాపైనా, పీసీసీ అధ్యక్షుడిపైన చేతబడి చేసినట్లు ప్రచారం సాగుతోంది" అని ముఖ్యమంత్రి అన్నారు. అంతకుముందు సంగారెడ్డిలోని ఐబీ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఏర్పాటు చేసిన జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సభలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, ఎమ్మెల్యేలు పి.సంజీవరెడ్డి, నవీన్‌యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు నీలం మధు, కాటా శ్రీనివాస్‌గౌడ్, నిర్మలారెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు.



# ఇందిరాభవన్‌లో 'జాతీయ గీత' వివాదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 (ప్రజాతీర్పు)**

ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం (ఇందిరా భవన్)లో శనివారం నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో ఓ వివాదాస్పద పరిణామం చోటుచేసుకున్నది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే జాతీయ జెండాను ఆవిష్కరిం చిన తర్వాత వేదిక వద్ద వందేమాతర గీతం ప్లే అవుతుండగా, పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ చేతితో చేసిన సంజ్ఞలు, అయిష్టంగా అగ్రనేత రాహుల్‌గాంధీ ముఖకవలికలు ఉండటమే అందుకు కారణం. ఆ సంజ్ఞలకు సంబంధించిన వీడియో, ఫొటో లో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఆమె కావాలనే గీతాన్ని నిలిపివేయాలని సూచించినట్లు బీజేపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. 'వందేమాతర గీతానికి చట్టబద్ధత కల్పించిన వేళ.. యావత్ దేశమంతా భక్తిశ్రద్ధలతో ఆలపిస్తున్నది. కానీ.. ఇందిరా భవన్‌లో గీతం ప్లే అవుతుండగా సోనియాగాంధీ ఆపేయాలని సూచించడమేంటి? జాతీయ గీతాన్ని పట్టించుకోకుండా కాంగ్రెస్ నేతలు సైగలు, సంజ్ఞలు చేసుకోవడం, ముచ్చట్లు పెట్టుకోవడాన్ని చూస్తే గీతం పట్ల కాంగ్రెస్ వైఖరేంటో తెలిసిపోతుంది' అంటూ విమర్శలు గుప్పించాయి. ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. సోనియాగాంధీ వందేమాతర గీతాన్ని ఆపేయాలని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపడే సింది. ఖర్గే కొన్ని గంటల పాటు నించునే ఉండటంతో సోనియా చొరవ తీసుకుని, ఆయన కోసం కుర్చీ తీసుకురావాలని ఆమె సంజ్ఞలతో సూచించారని స్పష్టం చేసింది.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ మీడియా జాతీయ గీత వివాదంపై మీడియా ద్వారా స్పందించారు. 'ఇందిరా భవన్‌లో చోటుచేసుకున్న పరిణామం ఒకటైతే, సోషల్‌మీడియాలో మరో అంశంపై నడుస్తున్నది' అని వాపోయారు. వందమాతరం గీతాన్ని ఆపేయాలని సోనియాగాంధీ సూచించలేదని, ఖర్గే కోసం కుర్చీ పురమాయించే సమయంలో ఆమె చేసిన సంజ్ఞలపై బీజేపీ రాజకీయం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేసి, వివాదం సృష్టించి జనాల దృష్టిని మళ్లించే పనిలో ఆ పార్టీ ఉందని విమర్శించారు.

అసలా.. గీతాన్ని జాతికి అంకితం చేసిందే కాంగ్రెస్ అని, తమ పార్టీ అంకిత భావమేం టో యావత్ దేశ పౌరులందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ సలహా మేరకు గాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, అబుల్ కలాం ఆజాద్, నెహ్రూ, గోవింద్ వల్లభ్ పంత్, సీ రాజగోపాలాచారి వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఆ గీతాన్ని ఆలపించి జాతికి అంకితం చేసినట్లు గుర్తుచేశారు. అలాంటి, కాంగ్రెస్ పార్టీ జాతీయ గీతాన్ని అవమానించిందని బీజేపీ ప్రచారం చేయడం హాస్యాస్ప దమని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీతోపాటు బీజేపీ నేతలకు గీతం చరిత్ర గురించి ఏమాత్రం తెలియదని వ్యాఖ్యానించారు.

# ఇండోనేసియాలో భూకంపం

**మావుమెర్, ఆగస్టు 15**

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సునామీ హెచ్చరికలు ముందు జారీ చేసినా సముద్ర మట్టంలో పెద్దగా తేడాలు లేకపోవడంతో ఇండోనేసియా వాతావరణ విభాగం, క్లైమటాలజీ అండ్ జియో ఫిజిక్స్ సంస్థ సూచనల మేరకు సునామీ ప్రమాదం లేదని తేల్చారు. అమెరికా జియలాజికల్ సర్వే లెక్కల ప్రకారం ఈ భూకంపం ఇండోనేసియాలోని ఫ్లోరెస్ ప్రాంతంలో, స్థానిక కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుఝాము 5.58 గంటలకు సముద్రగర్భంలో పది కిలోమీటర్ల లోతులో సంభవించింది. ఈస్ట్ నూసా టెంగార ప్రావిన్స్‌లోని ఎండే నగరానికి వాయువ్యంగా 68 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. భూకంపం తరువాత మధ్యాహ్న సమయానికి 235 ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో 6.2 తీవ్రత గల ప్రకంపన ఒకటి ఉండటం గమనార్హం. సముద్ర జల మట్టాల పరిశీలన కేంద్రాలు మంగ్గారై, ఈస్ట్ మంగ్గారైల వద్ద 5.3 అడుగుల ఎత్తైన అలలను గుర్తించాయి. అలాగే మావురోల్, ఎండే ప్రాంతాల్లో సుమారు మూడు అడుగుల ఎత్తు అలలు ఎగసిపడినట్లు తెలిసింది. బులుకుంబా, సులవేసి దక్షిణ ప్రాంతం, సాపే, బీమా ప్రాంతాల్లోనూ ఒకటిన్నర అడుగుల వరకూ అలలు ఎగసినట్లు సమాచారం. సిక్కా, పశ్చిమ మంగ్గారై, తూర్పు మంగ్గారై ప్రాంతంలో భూకంప ప్రభావం ఎక్కువగా ఉందని, సహాయక బృందాలు ఇక్కడి నుంచే దాదాపు 40 మృతదేహాలను వెలికితీశాయని జాతీయ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధిపతి ఫతూర్ రెహ్మాన్ తెలిపారు. మరో రెండు గ్రామాలను మట్టిదిబ్బలు కప్పేశాయని, మృతదేహాల కోసం ఇక్కడ కూడా గాలింపు కొనసాగుతోందని వివరించారు. మరోవైపు భూకంప బాధితులు ఎక్కువగా ఉండే అవకాశముందన్న అంచనాతో పలు ఆసుపత్రులు వీలైనంత మేరకు రోగులను ఖాళీ చేయిస్తున్న దృశ్యాలు స్థానిక టెలివిజన్ ఛానళ్లలో కనిపించాయి. అంతేకాకుండా.. గాయపడ్డ వారి చికిత్స కోసం బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, ఐవీ స్టాండ్లను సిద్ధంగా ఉంచారు. బాధితులను వేగంగా ఆసుపత్రులకు చేర్చే ఉద్దేశంతో ఇండోనేసియా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ మూడు హెలికాప్టర్లు, ఒక సహాయక నౌకను రంగంలోకి దించింది.

# మేమిచ్చిన రైతుబంధు నిధులే ఎక్కువ

**సిద్దిపేట, ఆగస్టు 15 (ప్రజాతీర్పు)**

ఈ విషయంలో తాను చెప్పింది తప్పయితే గన్‌పార్కు వద్ద అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాస్తానని, లేదంటే మీరు రాస్తారా అని రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ విషయంలో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి అన్నదాతలను రేవంత్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. సంగారెడ్డిలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సభలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "పంద్రాగస్టు రోజున దేశ, రాష్ట్ర అభివృద్ధి, స్వాతంత్ర్య సమరయోధుల గురించి మాట్లాడాల్సింది పోయి.. చిల్లర మాటలు మాట్లాడడం ఒక్క మీకే చెల్లింది. పంద్రాగస్టు రోజు కూడా అబద్ధాలు మాట్లాడిన ఏకైక సీఎం మీరే. రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీ లేకపోవడంతోనే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమం పెట్టి సంగారెడ్డి అభివృద్ధికి ఒక్క రూపాయి హామీ కూడా ఇవ్వలేదు. మీ చేతగానితనంతో సింగూరు ప్రాజెక్టు ఖాళీ అయింది. మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు నీళ్లు లేక ప్రజలు అలమటిస్తున్నారు. కేసీఆర్ హయాంలో ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను మీ ప్రభుత్వం మూలకు పడేసింది" అని సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు మండిపడ్డారు.

### నిరుద్యోగులకు మోసం

"అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు. వారికి క్షమాపణ చెప్పాలి. ఫీజు రీయింబర్సుమెంటు లేక విద్యార్థులు విలవిల్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ కోసం బడ్జెట్‌లో రూ.35వేల కోట్లు పెట్టి రూ.20వేల కోట్లు మాత్రమే ఇచ్చింది. రూ.15వేల కోట్లు ఎగ్గొట్టారు. రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ జరిగితే నేను రాజీనామాకు సిద్ధం. రైతులకు ఇస్తానన్న 24 గంటల కరెంటు మాయం చేశారు. నేను ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ, కుంభకోణాల గురించి బయటపెడితే నాపై చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. నాపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారు సాక్ష్యాలు చూపాల్సిందే. లేదంటే కోర్టుకు లాగుతా" అని అన్నారు.



## జమ్మికుంట తపాలా కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15 ప్రజాతీర్పు**

జమ్మికుంట స్థానిక సబ్ పోస్టాఫీస్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ యు. మహేందర్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. తపాలా శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, విశ్రాంత (రిటైర్డ్) ఉద్యోగులు, పోస్టల్ ఏజెంట్లు మరియు పట్టణ ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ...

**నిజాంసాగర్, ఆగస్టు 15 ( ప్రజా తీర్పు)**



నర్సింగ్ రావు పల్లి ఎక్స్‌రోడ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం

**(పగడాల రామారావు గార్ల మండల ప్రతినిధి)ఆగస్టు 15**

స్థానిక మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పలు కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు . మండల అధికారులు,ఉద్యోగులు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**శరత్ రావు - బ్యూరో కరీంనగర్, ఆగస్టు 15 (ప్రజాతీర్పు )**



80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా గ్రంథాల యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేష్ ఆధ్వ ర్యంలో కార్య క్రమం నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా చైర్మెన్ సత్తు మల్లేష్ జాతీయ జెండాను ఎగురవేసి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను, దేశం కోసం వారు చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ, స్వాతంత్రం సాధించడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రంథాలయాలు యువతలో జ్ఞానాన్ని, దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఫంక్షన్ హాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు-15**



పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ . ప్రజా ప్రభుత్వం జిల్లాలో 24,174 నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు గుర్తింపు కార్డు మాత్రమే కాదని, పేదలకు గౌరవంతో పాటు ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు ఉపయోగపడే ముఖ్యమైన పత్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారుల ద్వారా పట్టణాలు, గ్రామాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు.

పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి నెలా 3,700 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.

### ఇతర రాష్ట్రాల్లో అమలు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రాష్ట్రవ్యాప్తంగా రూ.21,650 కోట్ల మేర ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జిల్లాలో చేనేత, వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని, మహిళలకు పంపిణీ చేసే చీరల తయారీకి సిరిసిల్ల కేంద్రంగా నిలుస్తోందన్నారు. జిల్లాలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, రైతులు, మహిళలు, నేతన్నలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

### ప్రతి రేషన్ లబ్ధిదారుడికి సన్నబియ్యం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా వచ్చిన జీవించే హక్కు లో భాగంగా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం, సరకులు పంపిణీ చేస్తున్నారని వివరించారు. జిల్లాలో మొత్తం 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి మండలానికి ఐదు చొప్పున పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సోమవారం అన్ని మండలాల్లో పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులతో టీ రేషన్ యాప్ లో రేషన్ సరుకులు, రేషన్ దుకాణాలు, స్టాక్ నిలువలు, పూర్తి వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ విద్యాలయాలు, రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గత యాసంగిలో 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు కే ఎస్ బీ కుమారి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవపురం కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి

**మహాదేవపురం , ఆగస్టు 15 (ప్రజా తీర్పు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురం కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం లభించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లైఫ్‌స్పాన్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి కాలనీవాసులు నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని కాలనీవాసులను కోరారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన లైఫ్‌స్పాన్ హాస్పిటల్స్ వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం కాలనీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ దేవేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, దాబా శీను తదితరులు, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## సెయింట్ విన్సెంట్ హైస్కూల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 15**



ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఏఎంసి ఏరియాలోని సెయింట్ విన్సెంట్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పురస్కరించుకొని స్థానిక మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఏఎంసీ ఏరియాలోని సెయింట్ విన్సెంట్ హైస్కూల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్విస్ వింసెంట్ మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల త్యాగాల ఫలితం మన దేశ స్వాతంత్రం అని అలాగే భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద స్వాతంత్ర దేశమని , విద్యార్థులందరూ మన దేశాన్ని, మన జాతీయ జెండాని గౌరవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రైమరీ చిన్నారుల సైనికులు మరియు పోలీసుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసాలతో మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్విస్ విన్సెంట్ స్టాఫ్ అమర్ దీప్,టీచర్స్ సైలేజ, సౌమిక, మల్లేశ్వరి, కూల్సుమ్, కుమారస్వామి పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- సమ సమాజం ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం -- వేల్పుల భాస్కర్

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ఆగస్టు 15**



సుజాతనగర్: మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అంబేద్కర్‌వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సుజాతనగర్ ఎస్సై కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కళ్యాణి మాట్లాడుతూ కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా దేశ ప్రజలంతా సమానత్వంతో జీవించాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. కార్యక్రమ అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించినప్పుడే స్వాతంత్ర్యానికి పూర్తి అర్థం చేకూరుతుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో కుల వివక్ష, అంటరానితనం, అసమానతలను నిర్మూలించి సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. "సమ సమాజం ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం" అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. స్కూల్ విద్యార్థులు మహనీయుల వేషధారణలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, 22వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పావతి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు చింతలపూడి రాజశేఖర్, బత్తుల వీరయ్య, లింగం పిచ్చిరెడ్డి, లోశెట్టి నాగార్జున, సాంబ, బీఆర్ఎస్ నాయకులు చింతలపూడి జగన్, అలవాల కార్తీక్, సీపీఎం నాయకులు వీర్ల రమేష్, గండమాల భాస్కర్, చింతలపూడి సాయి, సీపీఐ నాయకులు వీర్ల మల్లేష్, కత్తి వెంకన్న తదితరులు హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు కేసుపాక వెంకటేశ్వర్లు, వేల్పుల రాజు, దంసలపురి గాంధీ, ఈట వెంకట సాయి, గుర్రం పవన్, కత్తి మనోజ్, తేలూరి ఉదయ్, కుక్కముడి ప్రసాద్, కేసుపాక శ్రీను, కుక్కముడి జగదీష్, సాత్విక్, రాకేష్ తదితరులతో పాటు మహిళలు, విద్యార్థులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావంతో ముందుకు సాగాలని పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు.

# టేకులపల్లి ఎం ఆర్ ఓ ఆఫీస్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 15**



టేకులపల్లి: టేకులపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని తహసీల్దార్వీరభద్రంలిఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని అందరూ ఆలపించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులనుస్మరించుకున్నారు. ప్రతి పౌరుడు దేశభక్తితో ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు. తహసీల్దార్ వీరభద్రం మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవలో మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.రెవెన్యూ శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని అన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కృష్ణప్రసాద్లి పాల్గొన్నారు.ఎం ఆర్ ఓ ఆఫీస్ సిబ్బందిఅందరూహాజరయ్యారు. కార్యాలయంలోని ఉద్యోగులు జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు.వేడుకల సందర్భంగా కార్యాలయాన్ని త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. సిబ్బంది అందరూ దేశభక్తి నినాదాలు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు. కోరం సురేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. స్వాతంత్ర్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తహసీల్దార్ వీరభద్రం అధికారులను అభినందించారు.కార్యాలయంలో సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవలు అందించాలని చెప్పారు.రెవెన్యూ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దని అన్నారు .నాయబ్ తహసీల్దార్ కృష్ణప్రసాద్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఆఫీస్ సిబ్బంది అందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకలకు స్థానిక ప్రజలు, నాయకులు హాజరయ్యారు. చివరగా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు.



## నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు.

**నిజాంసాగర్, ఆగస్టు 15( ప్రజా తీర్పు ):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని అన్నారు. దేశ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా గ్రంథాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు: గ్రంథాలయ చైర్మన్ దర్పల్లి చంద్రం

**సిద్దిపేట, ఆగస్టు 15 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



జిల్లా గ్రంథాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్పపల్లి,చంద్రం జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించింది , ప్రజా పాలనలో ప్రజలు కూడ సంతోషంగా ఉన్నారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు మరియు గ్రంథాలయ పాఠకులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,సూరియావర్మ సాకి ఆనంద్ ఇతర నాయకులు ,పాలుగోన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న మున్సిపల్ ఉద్యోగులు

ఉత్తమ ఉద్యోగులుగా జి. రాజిరెడ్డి, ఏ. భాస్కర్

**జమ్మికుంట, ఆగస్టు 15 ప్రజాతీర్పు**



జమ్మికుంట మున్సిపాలిటీలో ఉత్తమ ఉద్యోగులుగా మేనేజర్ జి. రాజిరెడ్డి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ , మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ ఇంటి పన్ను వసూళ్లలో 100 శాతం వసూళ్లు సాధించి, వరుసగా రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విజయానికి మేనేజర్ జి. రాజిరెడ్డి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ విశేష కృషి చేశారు.వారి సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందజేయడం పట్ల మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు ఇతరులు జి. రాజిరెడ్డి, ఏ. భాస్కర్‌లను అభినందించారు.

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆటో యూనియన్

**నిజాంసాగర్, ఆగస్టు 15 ( ప్రజా తీర్పు )**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంసాగర్-- పిట్లం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు దుర్గయ్య జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు.... దుర్గయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ఆగస్టు 15**

కొత్తగూడెం: తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యానగర్, కొత్తగూడెం ఆధ్వర్యంలో అసోసియేషన్ భవనం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సభ్యుడు ఏబీ కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ సిటిజన్స్‌కు క్యారంబోర్డు పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 15:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన రూ. 2,44,000/- ల చెక్కులను గ్రామ సర్పంచ్ డా. గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాస చిన్నయ్య 13500/-, చీకటి నాగమణి 40,000/-, గొల్లపెల్లి శ్రీనివాస్ 60,000 /-, కొంగరి లింగారెడ్డి 20,000/-, మూల రమేష్ 47,500/-, వేయిగండ్ల రాజు 23000/-, వంగపెల్లి పోచయ్య 40,000/-ల చెక్కులను పంపిణి చేసినట్లు సర్పంచ్ మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగొని సత్యం,భూసారపు భూమయ్య,వార్డు సభ్యులు పాలకుర్తి తిరుపతి,మూల ప్రశాంత్,బిసగోని అంజలి -తిరుపతి,గోనె సంతోష్,బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా పండుగ

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం.
- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్.

**జమ్మికుంట ఆగస్టు 15 ప్రజాతీర్పు**



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తికేయ ఐటిఐ కళాశాల నందు అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం శరత్ కుమార్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎనలేనివని, వారి పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన దేశ సమగ్రతను, సామరస్యాన్ని కాపాడుకోవడం పౌరులందరి ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సమాజ సేవలో ఆర్యవైశ్య సంఘం ఎప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులోనూ సామాజిక కార్యకలాపాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకల్లో జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేజర్ గ్రామపంచాయతీలో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ ఎక్కడ?

- ప్రజలకు తెలియని పారిశుద్ధ్య చర్యలు - దోమల బెడదపై ఆందోళన

**(పగడాల రామారావు ప్రజా (తీర్పు గార్ల మండల ప్రతిని ధి) ఆగస్టు 15**



గార్ల. స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో దోమల బెడద రోజురోజుకూ పెరుగుతున్నా, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయడం వంటి పారిశుద్ధ్య చర్యలు ఎక్కడ జరుగుతున్నాయో ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాల కారణంగా కాలువలు, మురుగు నీటి నిల్వలు పెరగడంతో దోమల వృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతోంది. దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "బ్లీచింగ్ పౌడర్ ఎక్కడ చల్లుతున్నారు? ఫాగింగ్ ఎప్పుడు చేస్తున్నారు?" అనే విషయం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, పారిశుద్ధ్య చర్యలపై గ్రామపంచాయతీ అధికారులు అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



జగిత్యాల లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి , బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. జీవన్ రెడ్డి.... - (గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 15



# ప్రతిష్టాత్మక పోలీస్ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు...

- పతకాలను అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 15.**



పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు ఎంపికైన 10 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పతకాలకు ఎంపికైన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో సేవలందిస్తున్న అధికారులకు ఈ గుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు.ఈ పతకాలు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు.ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమశీ లో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ , డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తి ఈ దేశం : మంత్రి మహ్మద్ అజారోద్దీన్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 15.**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్--2047' విజన్‌తో తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం లిజాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, విద్యార్థులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇల్లందు ఏరియాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి జి యం. వి. కృష్ణయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 15**



ఇల్లందు:ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఇల్లందు ఏరియాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జియం కార్యాలయంలో ఏరియా జియం వి. కృష్ణయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సి.ఇ.ఆర్. క్లబ్‌లో జరిగిన సెంట్రల్ ఫంక్షన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనిజాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్అండ్‌పీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, వివిధ పాఠశాలల విద్యార్థుల కవాతును తిలకించి గౌరవ వందనం స్వీకరించారు.

**జియం కీలక ప్రకటనలు:**

జియం శ్రీ వి. కృష్ణయ్య మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు విస్తరణ, ఆధునిక సాంకేతికత వైపు ముందుకు సాగుతోందన్నారు. సంస్థ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న లితాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు లభించడం భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు. మణుగూరు ఏరియా పీకే ఓసీ--2 డిప్‌సైడ్ బ్లాక్‌లిను వేలంలో దక్కించుకున్నామని తెలిపారు. వ్యాపార విస్తరణలో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలోకిలి ప్రవేశిస్తున్నామని, కర్ణాటక దేవదుర్గలో బంగారం, రాగి అన్వేషణకు లైసెన్స్ సాధించామన్నారు.ఒడిశా నైనీ బొగ్గు బ్లాక్‌లినుండిబొగ్గునుఎస్టీపీపీకి తీసుకొస్తున్నామని, ఇది సింగరేణి చరిత్రలో మైలురాయని అన్నారు.రామగుండం ఏరియా ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్‌లిఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం గనుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, సింగరేణి పాఠశాల మెరిట్ విద్యార్థులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.పాల్గొన్నవారు:సేవ అధ్యక్షురాలు రమ కృష్ణయ్య, ఇన్‌చార్జ్ ఎస్.ఓ. టు జి.ఎం. రామదాస్, డీజీఎం లు అజ్మీర తుకారాం, రవి కుమార్, నాగలక్ష్మి, నాగరాజు నాయక్, డి.ఐ సి.ఎం.ఓ డా. శారద దేవి, వివిధ మేనేజర్లు, సంఘ నాయకులు రాజారాం, బి. నాగేశ్వర రావు, శివప్రసాద్ పాల్గొన్నారు.



## భౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగరవేసిన మిద్దెల బాల్ రెడ్డి

**బౌరంపేట్, ఆగస్టు 15, ప్రజాతీర్పు**

భౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దెల బాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. అనంతరం బాల్ రెడ్డి మాట్లాడుతూ --- దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన ధ్యేయమని, రైతాంగానికి మరియు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం, రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోౕాూజూ వైస్ చైర్మన్ వెంకటేష్, సీఈఓ అసద్, డైరెక్టర్లు ఈ. యాదయ్య, భీమ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సిహెచ్. బాల్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మాజీ ఎంపీటీసీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు/గంగాధర, ఆగస్టు 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గంగాధర మండల మాజీ జెడ్పీటీసీ సత్తు కనకయ్య సతీమణి, మాజీ ఎంపీటీసీ సత్తు సత్తవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సత్తవ్వ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని స్వయంగా పాడె మోశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## బేగావత్ తండా ప్రాథమిక పాఠశాల చిన్నారులకు షూస్ అందజేసిన స్థానిక సర్పంచ్ బేగావత్ సంతోష్

- సర్పంచ్ పదవి లో ఉండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న వైనం

**కురవి ఆగస్టు 15(ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని బేగావత్ తండ గ్రామ సర్పంచ్ బేగవత్ సంతోష్ పిల్లల విద్య,ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిని పెట్టుకుని మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని,పేద,నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు వచ్చి చదువుకోవాలనే ఉద్దేశంతో షూస్ అందించడం జరుగుతుందని, అది నిజంగా గొప్ప సేవా కార్యక్రమం గా బేగవత్ సంతోష్ భావిస్తూ, అలాగే పాఠశాల ఉపాధ్యాయుల తరపున,విద్యార్థుల తరపున మరియు తల్లిదండ్రుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మన గ్రామంలోని ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు అభివృద్ధికి స్థానిక సర్పంచ్ బేగావత్ సంతోష్ అండగా నిలవాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఇదే కాకుండా బేగావత్ తండా అభివృద్ధి కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం,మన సర్పంచ్ బేగావత్ సంతోష్ కి మరోసారి హృదయపూర్వక తండా గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ అడానియా సుమన్, ఉపాధ్యాయునీలు,అంగన్వాడీ టీచర్ సరిత,ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందుకున్న బత్తిని సునీల్ కుమార్

**నర్సంపేట రూరల్, ఖానాపురం, ఆగస్టు 15, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట శాసనసభ్యులు దొంతిమాధవరెడ్డిఖానాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగాబుధరావుపేట గ్రామానికి చెందిన బత్తిని సునీల్ కుమార్ నియమిస్తూ ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియమాక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖానాపురం అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, సొసైటీ చైర్మన్ వల్లెపు శ్రీనివాస్ , బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్ల గౌడ్, గిరగాని నరసయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, వలస ప్రశాంత్ మరియు సీనియర్ నాయకులు, యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- గొడిశెలపేటలో ఉత్తమ విద్యార్థులకు నగదు పారితోషికం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 15:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో దొండ కృపాకర్, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డా. లవ కుమార్, రాజారాం పల్లిలో ని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సింహాచలం జగన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గొడిశెలపేట గ్రామంలో గత విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 98 శాతం మార్కులు సాధించిన మేరుగు వర్షిత్, కందికట్ల శ్వేత లకు గ్రామ వార్డు సభ్యులు జెల్ల సాగర్ యాదవ్, మేరుగు సుజాత- కుమార్ లు ఒక్కో విద్యార్థికి రూ.5000 /- నగదు పారితోషికం అందజేశారు.

## జిల్లా కోర్టులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ఆగస్టు 15**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నేను' అనే పదాన్ని విడిచి 'మనము' అనే భావనతో అందరినీ కలుపుకొని ముందుకు సాగితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కవిత కర్నాటి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.వి. హిమ పూజిత, రెండవ అదనపు న్యాయమూర్తి బి. రవికుమార్, కూకట్‌పల్లి నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తోటరాముడి స్వప్న, ఆదిలాబాద్ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షుడు (పూర్తి అదనపు బాధ్యత) సి.హెచ్.వి. నర్సింహారావు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ మురళీధర్, ప్రధాన కార్యదర్శి గడిపల్లి మహేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు గడదేశీ నాగరాజు, బానోత్ దేవదాస్, దొడ్డ ప్రసాద్, సంధ్యారాణి, ఉమ నకిరేకంటి, సీనియర్ న్యాయవాదులు రేపాక వెంకటరత్నం, పలివెల సాంబశివరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య, రమేష్‌కుమార్ మక్కడ్, లక్కినేని సత్యనారాయణ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు, పోలీస్ ప్రాసిక్యూటింగ్ అధికారులు, అజయ్‌కుమార్, అనిల్‌కుమార్, కోర్టు సిబ్బంది, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారి మట్ట రవీందర్, సిస్టమ్ ఆఫీసర్ నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి శాఖలో ఘనంగా పునరుద్ధరణ, ప్రారంభోత్సవం

- రూ.4 కోట్ల స్వయం సహాయక సంఘాల రుణాల పంపిణీ

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 15**



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గొల్లపెల్లి శాఖను ఆధునీకరించి నూతన రూపంలో తీర్చిదిద్దిన అనంతరం శాఖ పునరుద్ధరణ మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల మేర రుణాలను జంబో చెక్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ రవీంద్ర బాబు , ఐ=ణూ ౣణ శ్రీ రఘువరన్ గారు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజినల్ మేనేజర్ శ్రీమతి అరుణ సవిత , ఐ=ణూ౼ూౣణ శ్రీమతి సునీత గారు, జగిత్యాల జిల్లా ౣణవీ శ్రీ రామ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే జగిత్యాల జిల్లాలోని వివిధ శాఖల బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు, స్థానిక సర్పంచ్ మరియు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల రుణాలకు సంబంధించిన జంబో చెక్‌ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. మహిళా సంఘాలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు మరియు జీవనోపాధి కార్యకలాపాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని అధికారులు సూచించారు. గొల్లపెల్లి శాఖ ద్వారా మొత్తం రూ.201 కోట్ల మేర వ్యాపారాన్ని సాధించినట్లు అధికారులు తెలిపారు. శాఖ పునరుద్ధరణతో ఖాతాదారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. వ్యవసాయం, వ్యాపారం, స్వయం ఉపాధి మరియు ఇతర అవసరాలకు అర్హత కలిగిన వారికి రుణ సదుపాయాలను అందిస్తూ, స్థానిక ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఖాతాదారులు, రుణ లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 15**



ప్రజలకు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు దూసుకెళ్తుందని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ విజయంలో జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో లబ్ధిదారులకు కార్డులు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కోసం ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని, ర్యాంకింగ్‌లో 2వ స్థానంలో, విద్యార్థుల నమోదు విషయంలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1 కోటి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నామని, కొత్త సాంకేతికతతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ కార్డులు కీలకంగా మారనున్నాయని, రాష్ట్రంలో ప్రజాపాలన నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్‌తో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా 100 మంది లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోందని, రైతులు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా 40 వేల 456 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, రేషన్ కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కొనసాగింపుగా మంచిర్యాల జిల్లాలో 100 మంది లబ్ధిదారులకు కార్డులను అందించడం జరిగిందని, మండలాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, మంచిర్యాల నియోజకవర్గంలో పంటల ఉత్పత్తి ఊహించని విధంగా పెరిగిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి వృద్ధాప్య పెన్షన్ మినహా ఇతర కేటగిరీలకు ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేయడమే కాకుండా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజలు, రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, వేగంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అర్హులకు అందజేయడంలో స్మార్ట్ రేషన్ కార్డులు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## వడ్డేపల్లి ఎంక్లేవ్ బ్లాక్ 11/ఏలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కూకట్‌పల్లి, ఆగస్ట్ 15 (ప్రజాతీర్పు)**

కూకట్‌పల్లిలోని వడ్డేపల్లి ఎంక్లేవ్ బ్లాక్ 11/ఏ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తిని చాటుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ 11/ఏ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుద్దపల్లి కొండలరావు మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దపల్లి కొండలరావు, సందీప్, బాలు, సాల్ రెడ్డి, శివకుమార్, రాజ్‌కుమార్, వర్షం రాజు, వడ్డేపల్లి భూపతిరావు, విజయ్‌కుమార్, కృష్ణ రాయుడు తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో చిన్నారులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 15**

భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 100 కోట్ల 10 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకంలో 18 మంది లబ్ధిదారులకు 46 లక్షల 72 వేల 346 రూపాయల చెక్కును అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు, మీడియా, ప్రజల కొరకు గ్యాలరీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర కార్యక్రమాల ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 15**

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వేములవాడ టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు బొప్ప భిక్షపతి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన ఎందరో మహానుభావులను కీర్తిస్తూ స్మరణం చేసుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గొల్లపల్లి వేణు, తొగరి కరుణాకర్, కొప్పుల ప్రసాద్, షబ్బీర్, షహీద్ పాషా, మూర్తి రెడ్డి, మధు, బిక్షపతి, భరత్, శ్రీనివాస్, సురేందర్, మునిష్, ప్రసాద్, పాల్గొన్నారు



## మాసాయిపేట్ మండల వ్యాప్తంగా 80వ స్వతంత్ర దినోత్సవం సంబరాలు

**(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) ఆగస్టు 15**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల వ్యాప్తంగా 80వ జాతీయ జెండా పండుగలను ఘనంగా నిర్వహించారు వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది విద్యార్థులు గల్లి గల్లి తిరుగుతూ స్వతంత్ర భారత్ కి జై అంటూ స్వతంత్ర ఫలాలను గ్రామస్తులకు తెలియజేశారు. వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో కనువిందు చేశారు ముందుగా కచీరు దగ్గర జెండా ఎగురవేసి అనంతరం ప్రభుత్వ కార్యాలయాల్లో తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామపంచాయతీ, సిపిఎస్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, ప్రజా సంఘాల భవనాల దగ్గర జెండాను ఎగరవేశారు ఈసారి మొట్టమొదటిగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి, డి ఎల్ పి ఓ సాయి బాబా, ఎంఈఓ మధుసూదన్ రావు, పంచాయతీ కార్యదర్శిలు ప్రభుత్వ అధికారులు, అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీ కార్యకర్తలు మండల స్థాయి నాయకులు పాలకవర్గం పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఫంక్షన్ హాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలి
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 15**

ప్రజా ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ . ప్రజా ప్రభుత్వం జిల్లాలో 24,174 నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు గుర్తింపు కార్డు మాత్రమే కాదని, పేదలకు గౌరవంతో పాటు ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు ఉపయోగపడే ముఖ్యమైన పత్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారుల ద్వారా పట్టణాలు, గ్రామాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి నెలా 3,700 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.



### ఇతర రాష్ట్రాల్లో అమలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రాష్ట్రవ్యాప్తంగా రూ.21,650 కోట్ల మేర ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జిల్లాలో చేనేత, వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని, మహిళలకు పంపిణీ చేసే చీరల తయారీకి సిరిసిల్ల కేంద్రంగా నిలుస్తోందన్నారు. జిల్లాలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, రైతులు, మహిళలు, నేతన్నలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

### ప్రతి రేషన్ లబ్ధిదారుడికి సన్నబియ్యం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా వచ్చిన జీవించే హక్కు లో భాగంగా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం, సరకులు పంపిణీ చేస్తున్నారని వివరించారు. జిల్లాలో మొత్తం 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి మండలానికి ఐదు చొప్పున పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సోమవారం అన్ని మండలాల్లో పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులతో టీ రేషన్ యాప్ లో రేషన్ సరుకులు, రేషన్ దుకాణాలు, స్టాక్ నిలువలు, పూర్తి వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ విద్యాలయాలు, రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గత యాసంగిలో 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు కే ఎస్ బీ కుమారి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం) ఆగస్టు 15**

తాండూర్ మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పోలీస్‌స్టేషన్లలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాస్, తాండూర్ సర్కిల్ కార్యాలయంలో సీఐ దేవయ్య, తాండూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రసాద్, మాదారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సౌజన్య, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సుష్మ, మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం శ్యామల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారి కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఝాన్సీ రాణి , గ్రంథాలయంలో రామన్న జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గేయాలు, జాతీయ గీతాలాపనతో పాటు గౌరవ వందనం సమర్పించారు. అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో అధికారులు, సిబ్బంది, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు.

## తిరుమలాపూర్ లో విద్యుత్ షాక్ తో గొర్రె మృతి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 15**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన చిత్తారి జలంధర్ తండ్రి మల్లేశం వీరికి చెందిన గొర్రె శనివారం రోజున విద్యుత్ షాక్ తో మృతి చెందాది సిత్తారి జలంధర్ గ్రామ సమీపంలోని గొర్రెను మేపుతుండగా విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద మేత మేస్తున్న గొర్రెకు ఎర్త్ వైర్ నుండి విద్యుత్ షాక్ తగలడంతో గొర్రె అక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు



# నల్లగండ్ల డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజా తీర్పు)**



నల్లగండ్ల డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్, గోపనపల్లి, ఎన్టీఆర్ నగర్, నల్లగండ్ల తదితర ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, హనుమంత్, బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులకు బెడ్స్, షూస్ పంపిణీ

**(రాంపల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండల రిపోర్టర్) ఆగస్టు 15**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న విద్యా సామగ్రి, షూస్, బెడ్స్‌ను తాండూర్ మండలంలోని గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో శనివారం పంపిణీ చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జ్యోతిబాపూలే పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు పాఠశాలల్లో అందుతున్న భోజనం, వసతులపై వివరాలు సేకరించారు. భోజనం విషయంలోగానీ, ఇతర వసతుల విషయంలోగానీ ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని డాక్టర్ పెద్దబోయిన శంకర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అందించిన బెడ్స్‌ను వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో కవిత, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ మోమిన్ అలీ, ప్రధాన కార్యదర్శులు నవీన్ పటేల్, కటికల మల్లేష్, మచుకూరి సంతోష్, కార్యదర్శులు జైన సాంబయ్య, ప్రభాకర్, రాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గాజుల రమేష్, రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేందర్, నాయకులు జావిద్ హుస్సేన్, పప్పీ, శంకర్, ఆసిఫ్, పోషం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజా తీర్పు)**



మాదాపూర్ : ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణ రెడ్డి డీ. జీ.ఎం. హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, డ్యాన్స్‌లు, ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గిర్వాణి జోనల్ ఇంచార్జి, ఆర్చన ప్రిన్సిపాల్ , గ్రామజీ ఏ. జీ. ఎం.లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 15**

కరీంనగర్ మాధవ సేవా సమితి వఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమం ప్రారంభంలో అందరూ కలిసి సామూహికంగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. ఈ గీతాలాపన సభలో దేశభక్తి వాతావరణాన్ని మరింత ఇనుమడింపజేసింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీ డిఫెన్స్ కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత, ప్రతి పౌరుడు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ముఖ్య వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జి మాట్లాడుతూ దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు, దేశ భద్రత , ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ వేడుకల్లో మాధవ సేవా సమితి అధ్యక్షులు నిరంజన్ చారి ,కార్యదర్శి కామరపు ప్రసాద్ కరీంనగర్ విభాగం సహ సంఘ చాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణ చారి ,ప్రాంత ప్రచారక ప్రముఖ్ కట్ట రాజగోపాల్ తదితర సమితి సభ్యులు స్వయంసేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ భావాన్ని చాటుకున్నారు. దేశభక్తి నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది

# ఎందరో త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- స్వాతంత్ర్య దినోత్సవ సాక్షిగా ప్రభుత్వ విద్య పరిరక్షించబడాలి
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉద్ఘాటన...

**కురవి ఆగస్టు 15(ప్రజా తీర్పు విలేఖరి)**



కురవి మండలం లోని మోదుగులగూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనా రాయణ చారి జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులు మరియు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ చారి మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ విద్య పరిరక్షించబడాలని అన్నారు. గత విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో ప్రథమ,ద్వితీయ,తృతీయ,చతుర్థ స్థానాలు పొందిన రడం వర్షిత్,వేదాక్షరి సింధూర కీర్తి మరియు డింపుల్ లకు ఐదు వేల రూపాయలు ప్రథమ, ద్వితీయ స్థానాలకు పాఠశాల శాశ్వత దాత వేంశెట్టి చంద్రయ్య తృతీయ స్థానం పొందిన వారికి ప్రముఖ దంత వైద్యులు, డాక్టర్.వీరన్న నాయక్ ఐదు వేల రూపాయలు చతుర్థ స్థానం పొందిన డింపుల్ కు ఒక వెయ్యి రూపాయల చొప్పున మరియు వివిధ సబ్జెక్టులలో వంద శాతం మార్కులు పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరిగినది. పాఠశాలలో వేదిక నిర్మాణానికి యర్రంరెడ్డి వినోద్ రెడ్డి వారి (తండ్రి) రాంరెడ్డి జ్ఞాపకార్థం గా విరాళం అందజేశారు. వారికి పాఠశాల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అదే విధంగా వేడుకల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ దయ్యాల శ్రీధర్ గౌడ్,ఏ ఏ పి సి చైర్పర్సన్ కొత్త శారద,వార్డు మెంబర్లు,పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు లత,సలీం,ఇందిర,వీరన్న,రజిత,రమేష్,బలాస్టి రమేష్,భాగ్యలక్ష్మి, వెంకన్న, లక్ష్మ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట్ మండల కేంద్రంలో అనుమానాస్పదంగా ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై మహిళా మృతి

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) ఆగస్టు 15**



మాసాయిపేట గ్రామ శివారులోని నిజామాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళు లే బై రోడ్డు పైన పులి గుట్ట తండా కు చెందిన మాలోతు మన్ని భర్త వసురామ్,వయసు 40 సం.లు, కులం లంబాడి, వృత్తి కూరగాయల వ్యాపారం అనుమానాస్పదముగా ఏదో గుర్తుతెలియని వాహనము టక్కరిచి చనిపోయినట్లు ఉన్నట్లు మృతురాలి భర్త మాలోతు వాసురాం తండ్రి రాంసింగ్ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



# దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 15 ప్రజా తీర్పు**

నర్సంపేట లోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ దూపటి మనోహర్ గౌడ్, ప్రకాష్ గౌడ్ ల నానమ్మ కొమురమ్మ గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం కమ్మపల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఈ సందర్బం గా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రమేష్ గౌడ్ కీశే.కొమురమ్మ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,మోకుదెబ్బ చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, ఇల్ల సూరయ్య గౌడ్,కందుల స్వామి గౌడ్,దూపటి కృష్ణ మూర్తి గౌడ్,దూపటి మధుసూదన్ గౌడ్,దూపటి చంద్రమౌళి గౌడ్, గౌడ్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# కౌన్సిలర్ ఓదెలు గౌడ్ ను పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 15 ప్రజా తీర్పు**



నర్సంపేట మునిసిపల్ కౌన్సిలర్ ముగ్దంపురం గ్రామానికి చెందిన చీకటి స్వరూప -ఓదెలు గౌడ్ తమ్ముడు ఆర్టిసి ఉద్యోగి ప్రభాకర్ ద్వితీయ కుమారుడు ప్రదీప్ గౌడ్ శనివారం ఉదయం భువనగిరి జిల్లా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ ప్రదీప్ గౌడ్ పార్థీహ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రదీప్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొప్పగాని వెంకట్ గౌడ్, చెన్నారావు పేట మండలం అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, ఇల్ల సూరయ్య గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, బైరగోని రాజు కుమార్ గౌడ్,వేముల కట్టస్వామి గౌడ్,చీకటి శేఖర్ గౌడ్,చీకటి వెంకటేశ్వర్లు గౌడ్, నల్గొండ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్



**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 15**

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను శనివారం ఎగురవేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జడ్పీ కార్యాలయం ఆవరణలో ఎగురవేశారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో స్వాతంత్ర్య వేడుకలు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజా తీర్పు)**

మాదాపూర్ : శిల్పారామం మాదాపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం శిల్పారామం జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది అందరూ దేశభక్తి ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం యాంపి థియేటర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి. కుమారి దివ్య పాఠక్ బృందం భరతనాట్యం, దేబస్రి పట్నాయక్ బృందం ఒడిస్సి, అంబరీష్ లాహంకార్ బృందం "డోల్ తాషా" ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రామడుగు, ఆగస్టు 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**





రామడుగు మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, సహకార సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దాసరి రాజమల్లు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వరి, రామడుగు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కోదాటి రాజు, గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీలో చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి ఎం. ప్రభావతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ఆధ్వర్యంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశుసంవర్ధక శాఖ, విద్యుత్ శాఖ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, కురుమ సంఘం, పద్మశాలి సంఘం, ఆటో యూనియన్, ఆధ్వర్యంలోనూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలుచోట్ల విద్యార్థులకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి.

# ప్రజా సంక్షేమం.. అభివృద్ధే ధ్యేయం

- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పెద్దపల్లి జిల్లాకు 30,909 కొత్త రేషన్ కార్డులు.. 88,357 మందికి ప్రయోజనం
- రైతు భరోసా కింద 1.53 లక్షల మంది రైతులకు రూ.161.38 కోట్లు
- రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాకు కోకాకోలా
- స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు



**పెద్దపల్లి, ఆగస్టు 15 (ప్రజా తీర్పు):**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రస్తుతం సుమారు 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది అర్హులకు కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

### 88 వేల మందికి రేషన్ కార్డుల ప్రయోజనం

పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించినట్లు విజయరమణారావు తెలిపారు. చేయూత పింఛన్ల కింద 90,540 మందికి రూ.40.70 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే 4.74 లక్షల సిలిండర్లు అందించామని, ఇందుకు రూ.14.03 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు వివరించారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా రూ.245.27 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు.

### రైతు భరోసా కింద రూ.161 కోట్లు

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విజయరమణారావు తెలిపారు. రైతు భరోసా కింద జిల్లాలో 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతలో 65,757 రైతు కుటుంబాలకు రూ.13.15 కోట్లు అందించినట్లు వివరించారు. 75,257 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్లకు రూ.135 కోట్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణాల పురోగతి ఆధారంగా 5,982 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేసినట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. రెండో విడతలో మరో 5,250 ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గుడిసెల్లో నివసిస్తున్న 186 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశామన్నారు.

### విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం రూ.22 కోట్లు, భవిత కేంద్రాలకు రూ.66 లక్షలు, కస్తూర్బా విద్యాలయాలకు రూ.1.69 కోట్లు, ప్రీ-ప్రైమరీ విద్య బలోపేతానికి రూ.98.60 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. విద్యా ప్రమాణాల్లో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు చెప్పారు. రూ.101.45 కోట్ల అంచనా వ్యయంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరిస్తున్నామని, మంథనిలో 50 పడకల ఆసుపత్రి, గుంజపడుగులో పీహెచ్‌సీ, రామగుండంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

### బస్ డిపో.. బైపాస్ రోడ్డు సాకారం

పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నమైన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరయ్యాయని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని విజయరమణారావు తెలిపారు. అలాగే రూ.82 కోట్లతో నాలుగు వరుసలుగా సెంట్రల్ లైటింగ్‌తో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బైపాస్ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి హ్యామ్ మొదటి దశలో 141 కిలోమీటర్ల మేర 44 పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాన్ గ్రాంట్ల కింద 21 రహదారులకు రూ.574 కోట్లు, డీఎంఎఫ్‌టీ నిధులతో 19 రహదారి పనులకు రూ.187 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు.

### కోకాకోలా పెట్టుబడులు.. ఉద్యోగాలకు ఊతం

పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊతం లభించనుందని ప్రభుత్వ విప్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో జిల్లాకు వస్తోందన్నారు. రామగిరి మండలం రత్నాపూర్‌లో పరిశ్రమ ఏర్పాటుకు భూమిని గుర్తించినట్లు చెప్పారు. పరిశ్రమ ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. టీజీఐపాస్ ద్వారా 31 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేసినట్లు చెప్పారు.

### వరద బాధితుల రక్షకులకు సన్మానం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ స్థాయిలో సంగీత నాటక అవార్డు అందుకున్న దురిశెట్టి రామయ్యను ప్రభుత్వ విప్ ఘనంగా సన్మానించారు. మంథని ప్రాంతంలో వరదల సమయంలో ప్రజలను రక్షించడంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన అంతం శేఖర్, ఆకుల అరవింద్‌లను కూడా సన్మానించి అభినందించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు అందజేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలను అభినందించారు.

### విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ధర్మారం కేజీబీవీ విద్యార్థులు 'హే శుభ్ ఆరంభ్', జూలపల్లి కేజీబీవీ విద్యార్థులు 'తిరంగా', 'ఎత్తర జెండా' పాటలకు ప్రదర్శనలు ఇచ్చారు. ఎంజేపీ విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన 244 మంది ఉద్యోగులను ప్రభుత్వ విప్ ప్రశంసాపత్రాలతో అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు బి.శ్రీరాములు, జె.అరుణశ్రీ, డీసీపీ రాంరెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్డీఓ బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బేగావత్ తండా ప్రాథమిక పాఠశాల చిన్నారులకు షూస్ అందజేసిన స్థానిక సర్పంచ్ బేగావత్ సంతోష్.

- సర్పంచ్ పదవి లో ఉండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న వైనం...

**కురవి ఆగస్టు 15 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని బేగావత్ తండ గ్రామ సర్పంచ్ బేగవత్ సంతోష్ పిల్లల విద్య,ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిని పెట్టుకుని మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని,పేద,నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు వచ్చి చదువుకోవాలనే ఉద్దేశంతో షూస్ అందించడం జరుగుతుందని, అది నిజంగా గొప్ప సేవా కార్యక్రమం గా బేగవత్ సంతోష్ భావిస్తూ, అలాగే పాఠశాల ఉపాధ్యాయుల తరఫున,విద్యార్థుల తరపున మరియు తల్లిదండ్రుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మన గ్రామంలోని ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు అభివృద్ధికి స్థానిక సర్పంచ్ బేగావత్ సంతోష్ అండగా నిలవాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఇదే కాకుండా బేగావత్ తండా అభివృద్ధి కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం,మన సర్పంచ్ బేగావత్ సంతోష్ కి మరోసారి హృదయపూర్వక తండా గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ అడానియా సుమన్, ఉపాధ్యాయునీలు త్రిపుర, గౌతమి,అంగన్వాడీ టీచర్ సరిత,ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు..

## స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం ఆపాలి: డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 15 ప్రజాతీర్పు**



స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపుతూ వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం సరికాదని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ప్రజలు రేషన్ పొందుతున్నారని, ఇప్పుడు కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతో సుమారు రూ.600 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం అవసరమా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే అప్పుల భారంతో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఇలాంటి అనవసర వ్యయం మరింత భారంగా మారుతుందని అన్నారు. గతంలో కూడా రేషన్ షాపుల కోసం సంచుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, నాసిరకం సంచులు పంపిణీ చేసిన ఘటనలను ప్రజలు మరచిపోలేదన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతో జరుగుతున్న అనవసర ఖర్చును ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, సబ్సిడీలు, ఇతర మౌలిక సదుపాయాల సహకారంతో కొనసాగుతున్న రేషన్ వ్యవస్థలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర ఆహార శాఖ మంత్రి ఫోటోలు రేషన్ కార్డులపై తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పాత్రను విస్మరించి కేవలం రాష్ట్ర నాయకుల ఫోటోలతో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయాలనే నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇది ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియకుండా చేయడమే అవుతుందని పేర్కొన్నారు.

### బీజేపీ ప్రధాన డిమాండ్లు

ప్రధానమంత్రి, కేంద్ర ఆహార శాఖ మంత్రి ఫోటోలు లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులను ముద్రించరాదు, పంపిణీ చేయరాదు. కేంద్ర నాయకుల ఫోటోలను తొలగించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. ఇప్పటికే పంపిణీ చేసిన కార్డుల్లో కేంద్ర ప్రభుత్వ పాత్రను ప్రతిబింబించే విధంగా అవసరమైన సవరణలు చేయాలి. ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేసే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి. ఇది కేవలం రాజకీయ మర్యాదకు సంబంధించిన విషయం కాదని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్ణయాలను సవరించకపోతే ప్రజల మద్దతుతో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి
జిల్లా ప్రధాన కార్యదర్శి భారతీయ జనతా పార్టీ -- వరంగల్



## మెరిట్ విద్యార్థులకు క్యాష్ ప్రైజ్‌లు

**రామడుగు, ఆగస్టు 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలం గుండి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో 10కి గాను10 జీపీఏ సాధించిన సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు క్యాష్ ప్రైజ్‌లు, మెమెంటోలు, మెడల్స్ అందజేశారు. గణితంలో 10కి 10 మెరిట్ సాధించిన విద్యార్థులు అయేషా సిద్ధిక్, యం. కీర్తన, యం. మనస్విని, ఎన్. వైష్ణవి, యం. శేషికుమార్, కే. ప్రణయ్లకు, సైన్స్‌లో 10కి10 సాధించిన యం. కీర్తన, యం. మనస్వినిలకు నగదు బహుమతులు, మెమెంటోలు, మెడల్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. భగవంతయ్య చేతుల మీదుగా గణిత ఉపాధ్యాయురాలు కే. మంజుల, సైన్స్ ఉపాధ్యాయురాలు కవిత సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయురాలు కే. మంజుల మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో చదువులో మరింత రాణించి, ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్యాష్ ప్రైజ్‌లు, మెమెంటోలు, మెడల్స్ అందించిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ఎస్. భగవంతయ్యతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్ లో ఘనంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 15**

కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయం, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో, రైతు మార్కెట్ లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా కార్యాలయం, మార్కెట్ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆవిష్కరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకుల నరసన్న పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో డిఎంఓ పద్మావతి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్ ఓదేలు రణవేణి సంపత్ మలోతు మాలతి కాజా ఖాన్ బోనాల శ్రీనివాస్ పంజాల శ్రీనివాస్ రుద్ర రాము తప్పట్ల రాజు పల్లె శివకుమార్ భూమయ్య జగ్గని కనకయ్య అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా కరీంనగర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లోను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. చొప్పదండి మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ పార్టీ వికలాంగ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోదాల సైదులు యాదవ్ కి ఘన సన్మానం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు 15**



శుక్రవారం చంపాపేట ప్రభుత్వ సదనంలో వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ ఆధ్వర్యంలో సోషల్ జస్టిస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోదాల సైదులు యాదవ్ కి అధ్యక్ష పదవి వచ్చినందుకు సన్మానం చేసి భవిష్యత్ లో ఎనో ఉన్నత పదవులు పొందాలని మరియు పంచాయతీ నుండి పార్లమెంట్ వికలాంగుల రాజకీయ కొరకు పెద్ద పిట వేయాలి అని వంశరాజ్ రామచంద్ర అన్నారు. ఈ కార్యక్రమం క్రమంలో రమేష్ మల్లు వెంకట్ ఆంజనేయులు సైదులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన సన్నబియ్యం

**పెద్దపల్లి, ఆగస్టు 15 (ప్రజా తీర్పు)**

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించగా, అన్ని జిల్లాల్లోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పెద్ద పుస్తకం రూపంలో ఉన్న రేషన్ కార్డులకు బదులుగా సులభంగా వెంట తీసుకెళ్లేలా స్మార్ట్ కార్డులను రూపొందించామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అనేక కుటుంబాలు రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన కుటుంబాలకు కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారులను చేర్చినట్లు వివరించారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 2,46,157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నట్లు తెలిపారు.

### సన్నబియ్యం దుర్వినియోగం వద్దు

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.60 విలువ చేసే బియ్యాన్ని ప్రభుత్వం రైతుల నుంచే కొనుగోలు చేస్తోందన్నారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.1,050 కోట్ల బోనస్ చెల్లింపులు జరుగుతున్నాయని వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోనే రైతులకు సుమారు రూ.60 కోట్ల బోనస్ అందిందని చెప్పారు. పెద్దపల్లిలో ఉత్పత్తి అవుతున్న సన్నరకం ధాన్యం నుంచి తయారైన బియ్యాన్ని సిరిసిల్ల, మంచిర్యాల తదితర జిల్లాలకు కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం



దుర్వినియోగం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడం సరికాదని, అవసరం లేని వారు రేషన్ బియ్యం తీసుకోకుండా అర్హులైన పేదలకు పథకం పూర్తిస్థాయిలో అందేలా సహకరించాలని సూచించారు.

### 30 వేలకుపైగా కొత్త కార్డులు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం 2,46,157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నట్లు చెప్పారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ఇంకా అర్హులైన వారు ఉంటే మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. హోలోగ్రామ్, క్యూ ఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను టి-రేషన్ యాప్‌కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. సాంకేతికతను వినియోగించి రేషన్ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### కులాంతర వివాహ జంటలకు ప్రోత్సాహకం

కార్యక్రమంలో భాగంగా కులాంతర వివాహాలు చేసుకున్న 116 జంటలకు రూ.2.50 లక్షల చొప్పున ప్రోత్సాహక ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను ప్రభుత్వ విప్, కలెక్టర్ అందజేశారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020